GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 303 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 09.05.2025 | పేజీలు : 3

## సీఎం చంద్రబాబు భద్రత

- పటిష్ట చర్యలకు డీజీపీ ఆదేశం

**టీ మీడియా, మే 8,అమరావతి :**



ఆపరేషన్ సిందూర్ తరువాత వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ప్రజలు, సంస్థల రక్షణ, వీఐపీల భద్రతపై ఉన్నతాధికారులు హైలెవల్ రివ్యూ చేశారు. ప్రస్తుత పరిస్థితులు, తీసుకోవాల్సిన చర్యలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హాతో పాటు ఉన్నతాధికారులు సమీక్షకు హాజరు అయ్యారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సెక్యూరిటీ విషయంలో పటిష్ట చర్యలకు డీజీపీ ఆదేశించారు.మరింత పటిష్టంగా సీఎం చంద్రబాబు భద్రతా చర్యలు ఉండాలని ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ అధికారులకు డీజీపీ తెలిపారు.సెక్యూరిటీ ప్రొటోకాల్స్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఎక్కడా రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. జన సమూహంలోకి ముఖ్యమంత్రి వెళుతున్న సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు.భద్రతా చర్యల విషయాన్ని ఉన్నతాధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. సామాన్య ప్రజలు, కార్యకర్తలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన మేర భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు.

# సరిహద్దు సీల్

## అర్ధరాత్రి పాకిస్థాన్ దాడి




### క్షిపణి వ్యవస్థను ధ్వంసం చేసిన భారత్

**టిమీడియా, మే8, లాహోర్:** పాకిస్థాన్ మోహరించిన క్షిపణి రక్షణ వ్యవస్థలు లక్ష్యంగా భారత సైన్యం దాడులు జరిపింది. లాహోర్‌లోని క్షిపణి రక్షణ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. ఈ నెల 7అర్ధరాత్రి నుంచి భారత సరిహద్దులపై దాడులకు పాకిస్థాన్? ప్రయత్నించింది. డ్రోన్లు, మిస్సైళ్లతో భారత్‌పై దాడికి పాల్పడింది. దీంతో పాక్ డ్రోన్లు, మిస్సైళ్లను నిర్వీర్యం చేసిన భారత క్షిపణి రక్షణ వ్యవస్థ నిర్వీర్యం చేసిందని అధికారులు గురువారం వెల్లడించారు.

#### పాక్ దుస్సాహసం

పాకిస్థాన్ దుస్సాహసం చేసింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత సరిహద్దు వెంబడి విచక్షణ రహితంగా కాల్పులకు తెగపడింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్ము, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తల, జలంధర్, లూధియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తర్‌లై, భుజ్‌లను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రయత్నించిందని అధికారులు తెలిపారు. డ్రోన్లు, క్షిపణులతో సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు చెప్పారు. అయితే భారత్‌పై పాకిస్థాన్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనట్లు తెలిపారు. పాకిస్థాన్ కాల్పుల కారణంగా ముగ్గురు మహిళలు, ఐదుగురు పిల్లలు సహా 16మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది.

#### భారత్ స్ట్రాంగ్ కౌంటర్

పాకిస్థాన్ చేసిన ప్రయత్నాలను ఇంటిగ్రేటెడ్ కౌంటర్ అన్‌మ్యాన్డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్ (గ్రిడ్ మరియు ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్) తిప్పికొట్టాయని రక్షణ శాఖ తెలిపింది. ఉదయం(మే 8) భారత సాయుధ దళాలు పాకిస్థాన్‌లోని అనేక ప్రదేశాలలో వైమానిక రక్షణ రాడార్లు,1 వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నాయి. భారత ప్రతిస్పందన- పాకిస్థాన్ ఎంత తీవ్రతతో చేసిందో అది స్థాయిలో ఉంది. “ అని మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే, లాహోర్‌లోని వైమానిక రక్షణ వ్యవస్థను నిర్వీర్యం అయినట్లు విశ్వసనీయంగా తెలిసిందని రక్షణ శాఖ తెలిపింది








#### విమానాశ్రయాలు బంద్

-ఆపరేషన్ సిందూర్’ తర్వాత భారత్ అప్రమత్తమైంది. పాకిస్థాన్‌తో సరిహద్దు ఉన్న రాష్ట్రాల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది. ఏ తరహా పరిస్థితి ఎదురైనా దీటుగా బదులిచ్చేందుకు భద్రతా చర్యలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. అంతేకాకుండా ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే, కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక భారత్? వాయుసేన కూడా పూర్తిగా అప్రమత్తమైంది. పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లోని విమానాశ్రయాలను మూసివేశారు. గగనతలంలో యుద్ధవిమానాల గస్తీ కాస్తున్నారు. ఇక్కడమిసైల్‌డిఫెన్స్ వ్యవస్థలనుయాక్టివేట్ చేశారు.పెరుగుతున్న ఉద్రిక్తత మధ్య, పంజాబ్‌లోని ఆరు సరిహద్దు జిల్లాలు ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫాజిల్కా, అమృత్‌సర్, గురుదాస్‌పూర్స్ తర్న్ తరన్ - లోని అన్ని పాఠశాలలను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్థాన్‌తో పంజాబ్ 532 కి.మీ సరిహద్దును పంచుకుంటుంది. అందువల్ల, ఏదైనా సైనిక ఉద్రిక్తత సమయంలో పంజాబ్ ప్రభుత్వ పాత్ర చాలా కీలకంగా మారుతుంది. సరిహద్దుకు సమీపంలో ఉన్న అన్ని జిల్లాలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను సర్కారు రద్దు చేసింది. అవసరమైతే పంజాబ్ పోలీసులు కూడా రెండవ శ్రేణి రక్షణ వ్యవస్థగా పాకిస్థాన్‌కు దీటుగా స్పందించడానికి సైన్యంతో చేరతారని మంత్రి అమన్ అరోరా తెలిపారు.భద్రతా చర్యల్లో భాగంగా మే 10 వరకు ఉత్తర, వాయవ్య రాష్ట్రాల్లోని 21కి పైగా విమానాశ్రయాలు మూసివేయాలని కేంద్రం ఆదేశించింది. తదుపరి నోటీసు వచ్చేవరకు ఎలాంటి రాకపోకలు ఉండకూడదని స్పష్టం చేసింది. రాజస్థాన్?లోని జోధ్‌పుర్, బికనేర్, కిషన్‌ఘర్ విమానాశ్రయాలను మూసివేశారు. ఇక చర్యల్లో భాగంగా అమృత్ సర్ విమానాశ్రయాన్ని మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పంజాబ్ అంతటా హై అలర్ట్ ఉందనీ, బహిరంగ ప్రదేశాల్లో జనాలు గుమిగూడకూడదని సూచించారు. భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు అధికారులకు అన్ని రకాల సెలవులను రద్దు చేసినట్టు తెలిపారు. తక్షణమే సిబ్బంది విధులకు హాజరుకావాలని పేర్కొన్నారు.

### మానవ వనరుల అభివృద్ధికి

# పకడ్బందీ చర్యలు

## వైద్యంపై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు

- 450 కోట్లతో 90 ట్రామా సెంటర్లు
- డిప్యూటీ సి.ఎం., మంత్రులు

**టిమీడియా, మే8,రఘునాథపాలెం(ఖమ్మం ):**





మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం డిప్యూటీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని, దీంతో మెడికల్ కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి, నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని డిప్యూటీ సీఎం తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళాశాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. 2024- 25 ఒక్క సంవత్సరం లోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు.. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు.అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు.సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని, 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ,లి వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని, ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో కూడా 6 పి.హెచ్.సి. లను మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వైద్యపరంగా ప్రజలు హైదరాబాద్ పై ఆధార పడకుండా ఇక్కడనే సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన 4 వేల 100 కోట్ల నిధుల నుంచి రీజనల్ క్యాన్సర్ సెంటర్ 37 కోట్లతో వరంగల్ కు, ఆర్గన్ రిట్రివల్ సెంటర్ ఖమ్మం జిల్లాలకు మంజూరు చేయబోతున్నామని అన్నారు. ఎన్.సి.డి. రోగుల సంఖ్య రోజు, రోజుకు పెరుగుతోందని, దీనిని అరికట్టేందుకు ప్రతి జిల్లాకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం ప్రాంతంలో వ్యాస్కులర్ యాక్సిస్ సెంటర్ ఏర్పాటు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైం ను 18 నుంచి 14 నిమిషాలకు తగ్గించేందుకు నూతనంగా 213 అంబులెన్స్ ప్రారంభించామని, దీనిని 11 నిమిషాల తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా ఆదివాసి మండలాల్లో 2 అంబులెన్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. ఖమ్మంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మిడ్ వైఫరీ కోర్సులు అందించేందుకు కృషి చేస్తామని, వీటి ద్వారా సి సెక్షన్ డెలీవరి తగ్గుతాయని అన్నారు. పేదల వైద్యం, విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలో జాతీయ, స్టేట్ రహదారులపై సుమారు 90 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని, బ్లాక్ స్పాట్ లో వద్ద ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు. .మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాసన సభ వంటి అనేక కారణాల వల్ల వైద్య కళాశాల శంకుస్థాపన ఆలస్యమైందని, నేడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషకరమని అన్నారు. మెడికల్ కళాశాలలు, అనుబంధంగా నర్సింగ్ కళాశాల లు ఏర్పాటు అవుతున్నాయని, ఖమ్మం జిల్లాలో కూడా నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.

# ఆపరేషన్ సిందూర్ ఆగదు

- -100మంది ఉగ్రవాదులు హతం
- - అఖిలపక్ష భేటీలో రాజ్‌నాథ్ సింగ్

**టిమీడియా, మే8,ఢిల్లీ:**



ఆపరేషన్ సిందూర్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు కేంద్ర రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ పేరిట గట్టిగా బదులిచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఆ ఆపరేషన్ గురించి వివరించేందుకు గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన అఖిలపక్ష భేటీకి పలువురు నేతలు హాజరయ్యారు. ఆ సమయంలో ఆపరేషన్ సిందూర్?పై రక్షణ మంత్రి రాజ్?నాథ్ రాజకీయ పార్టీలకు వివరించారు.అయితే పహల్గాం ఉగ్రదాడి తర్వాత అఖిలపక్ష భేటీ జరగడం ఇది రెండోసారి. కేంద్రం తరపున మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్.జైశంకర్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సందీప్ బందోపాధ్యాయ్, టీఆర్ బాలు తదితరులు పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఆయనే ప్రధాని మోదీ సందేశాన్ని వినిపించారు.తొమ్మిది ఉగ్ర స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు నిర్వహించాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం. దీనికి సంబంధించిన మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నాం. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుందన్న ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడే వెల్లడించలేం. ఈ ఉద్రిక్తతలను పెంచాలన్న ఉద్దేశం మాకు లేదు. కానీ పాక్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే మాత్రం వెనక్కి తగ్గేదే లేదు” అని తెలిపారు.

#### ప్రతిపక్షాలు అత్యంత పరిణతితో

అఖిలపక్ష సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ వివరాలు, ప్రభుత్వ ఉద్దేశాలను రక్షణమంత్రి ప్రతిపక్ష నేతలకు వివరించారని తెలిపారు. ఇది కొనసాగుతున్న ఆపరేషన్ గనుక సాంకేతిక అంశాలను ఆయన వెల్లడించలేకపోయారని అన్నారు. ప్రతిపక్షాలు అత్యంత పరిణతితో వ్యవహరించాయని కొనియాడురు. ఈ అంశంలో రాజకీయాలకు తావు లేదని రిజిజు వెల్లడించారు.

#### ఐక్యంగా నిలబడుతాం: రాహుల్

ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిపక్షాలు ఐక్యంగా నిలిచి ప్రభుత్వానికి అండగా ఉంటున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. దేశం కోసం కేంద్రం తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కొనసాగుతోందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారని రాహుల్ పేర్కొన్నారు.

3లో..

### హై కోర్టుల్లో 7లక్షల పెండింగ్ కేసులు

జడ్జీల నియామకంపై సుప్రీం వ్యాఖ్యలు

### పాతబస్తీలో హైడ్రా కూల్చివేతలు

### మోదీ చేస్తే గొప్ప - తెలంగాణ ప్రభుత్వం చేస్తే తప్పా

## శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దు

- సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో ర్యాలీ
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, ఉన్నతాధికారులు




3లో..

# శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దు

- సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో ర్యాలీ
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, ఉన్నతాధికారులు




**టీ మీడియా, మే 8,హైదరాబాద్ బ్యూరో :**

దేశంపై దాడికి పాల్పడిన వారిని పూర్తిస్థాయిలో నిర్మూలించే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు పూర్తిస్థాయిలో మద్దతిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేసిన భారత సైన్యానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం సంఘీభావ ర్యాలీ నిర్వహించింది. ఒకే గొంతుకై, ఒకే స్వరంతో గళం వినిపిద్దాం : సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్ వరకు నిర్వహించిన ర్యాలీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారత సైన్యానికి నైతిక మద్దతు తెలిపే సంఘీభావ ర్యాలీలో రేవంత్ రెడ్డి ముందుండి నడిచారు. ఆ కార్యక్రమానికి సైన్యం, నౌకాదళం, వైమానిక దళానికి చెందిన అధికారులు, సచివాలయ ఉద్యోగులతోపాటు పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ముష్కరుల దాడిలో అమరులైన వారికి అంజలి ఘటించారు. దేశ పౌరుడిగా మన సాయుధ దళాలకు అండగా నిలుస్తున్నామన్న ఆయన అంతా ఒకే గొంతుకై, ఒకే స్వరంతో గళం వినిపిద్దామని పిలుపునిచ్చారు.

**పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలి**

ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకుంటే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లేనని, ఈ భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లేనని అన్నారు. 140 కోట్ల మంది భారతీయులమంతా ఒక్కటేనని అన్నారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవటంలో అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు.

**ర్యాలీ ద్వారా సందేశం**

ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీల మధ్య భిన్న అభిప్రాయాలు ఉండాలని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి అని తెలిపారు. ప్రపంచ దేశాల్లోనే భారత్ ఒక గొప్ప దేశంగా నిలబడిందని, భారత్ అనుసరిస్తున్న శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దని పేర్కొన్నారు. పహల్గాంలో మహిళల సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్ సరైన జవాబు అని తెలిపారు. భారత్ తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదని హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉందని, ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నామని అన్నారు.



# కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలి

- -డిసిఓ వాల్య నాయక్

**టీ మీడియా, మే 8, మల్హర్ రావు:**

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని సహకార సంఘం జిల్లా డిసిఓ వాల్య నాయక్ కొనుగోలు కేంద్రాల ఇంఛార్జ్ లను ఆదేశించారు.గురువారం ఆయన తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొ%శీ%దయ్య తో కలిసి మండలంలోని తాడిచెర్ల, మల్లారం,ఎడ్లపల్లి, కొండంపేట,కొయ్యూర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో కొనుగోలుకు సంబంధించి ముఖాముఖి మాట్లాడారు.కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లను ట్యాబ్ ఎంట్రీలను తక్షణమే పూర్తి చేయాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ధాన్యం విక్రయించిన రైతులకు వారం రోజుల్లో డబ్బులు పడేలా చూడాలన్నారు.రైతులు ధాన్యం విక్రయించిన వెంటనే ట్రక్ సిట్ ఇవ్వాలన్నారు.అకాల వర్షాలు వస్తున్నాయని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువ లేకుండా తక్షణమే కేటాయించిన బిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు.కొనుగోలు ప్రక్రియలో తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు గురిచేద్దని ఆయన సూచించారు. అకాల వర్షాలు వస్తున్నందున కొలుగోలు కేంద్రాల్లో టార్ఫాలిన్లు సిద్ధంగా ఉంచాలని ఆయన తెలిపారు. కొనుగోలు జరిగిన తదుపరి రైతులకు బాధ్యత లేదని కొనుగోలు కేంద్రాలు ఇన్ చార్జీలు పూర్తి బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



## పాతబస్తీలో హైడ్రా కూల్చివేతలు

### తీవ్ర ఉద్రిక్తత.. జేసీబీకి అడ్డంగా వెళ్లి..

**టీ మీడియా, మే 8,హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపింది. ఈ మేరకు హైడ్రా అనే ఒక వ్యవస్థను ఏర్పాటు చేసింది. నగరంలోని చెరువులను ఆక్రమించి కట్టిన కట్టడాలను, అక్రమ ఆస్తులను ధ్వంసం చేసి పేదవాడికి సరైన న్యాయం కల్పించేలానేది దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ క్రమంలో చెరువులను ఆక్రమించి నిర్మించిన ఎంతో మంది బడా బాబులకు చెందిన బిల్డింగ్‌లను హైడ్రా నేలమట్టం చేసింది. హైడ్రా ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ చర్యలపై కొందరు ప్రశంసలు కురిపిస్తున్నా.. మరోవైపు విమర్శలు కూడా వస్తున్నాయి. ఇదే క్రమంలో తాజాగా చాంద్రాయణగుట్టలో హైడ్రా కూల్చివేతల వల్ల పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి.హైదరాబాద్ నగరం పాతబస్తీ చాంద్రాయణగుట్టలోని అక్బర్‌నగర్ ప్రాంతంలో నగర పాలక అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టారు. ఇది కాస్తా స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ, అనధికారంగా నిర్మించబడిన షాపులను హైడ్రా నేతృత్వంలో అధికారులు కూల్చివేశారు. ఈ క్రమంలో హైడ్రా చర్యలను ప్రతిఘటిస్తూ స్థానికులు జేసీబీకి ఎదురు నిలిచారు. తమ స్థలాల్లో నిర్మించుకున్న కట్టడాలను కూల్చవద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. ఇది కాస్తా ముదిరి పోలీసులు, స్థానికులకు మధ్య తోపులాటకు దారి తీసింది. నిబంధనల ప్రకారం అవన్నీ అక్రమ ఆస్తులనీ, ప్రభుత్వ ఆదేశాల మేరకు కూల్చివేతలు తప్పవని పోలీసులు వివరిస్తున్నా పట్టించుకోలేదు. ఇప్పుడు హైడ్రా పేరుతో తమ ఆస్తులను ధ్వంసం చేస్తే, ప్రభుత్వమే తమకు ఏదైనా మార్గం చూపించాలని నిరసన వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా.. హైడ్రా కూల్చివేతల చర్యలకు వ్యతిరేకంగా పార్టీకి చెందిన కార్పొరేటర్లు.. హైడ్రా, మున్సిపల్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పాతబస్తీ ప్రజలకు ఇలాంటి ప్రభుత్వ చర్యలపై ముందస్తు సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా కూల్చివేతలు చేపట్టడం అన్యాయమన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి ఇకనైనా హైడ్రా చర్యలపై ఒక నియంత్రణ తీసుకురావాలని కోరుతున్నారు.

# అనుమతులు లేకుండానే ఐల్యాండ్ నిర్మాణం

- 100 ఎకరాల చెరువు కబ్జా
- పూడికతీత పనులను పెండింగ్‌లో

**టీ మీడియా, మే 8,వరంగల్ :**

కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) నిర్మిస్తున్న ఐల్యాండ్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని విశ్వసనీయంగా తెలిసింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన భద్రకాళి చెరువుకు వందేండ్ల చరిత్ర ఉంది. నాటి నుంచి నేటి వరకు చెరువు పూడికతీత, చెత్తాచెదారంతో నిండిపోయి ఉంది. వరదలు ఉధృతంగా వచ్చిన సందర్భాల్లో వరంగల్ నగరంపై నీరు వచ్చేది. అయినా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు చెరువు పూడికతీతకు రూ.11.50 కోట్లు కేటాయించింది. వరద నివారణ పనులకు రూ.158 కోట్లు మంజూరు చేసింది. చెరువులో 1.2 మీటర్ల (తవ్వి) మేరకు పూడికను తొలగించడానికి ఈ నిధులు కేటాయించగా, చెరువు పూడిక రవాణాకు సంబంధించి డీడీల రూపంలో ఒక్క క్యూబిక్ మీటర్‌కు రూ.71.83 వసూలు చేశారు. డీడీల రూపంలో ఇప్పటికే నీటిపారుదల శాఖకు రూ.2.6 కోట్ల మేరకు నగదు జమయ్యింది. 1972లో ఈ చెరువును నీటిపారుదల శాఖ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించింది. తాజాగా ఈ పనులను చేయడం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సాధ్యం కాదని నీటిపారుదల శాఖకు అప్పగించారు. నీటిపారుదల శాఖ ఈ చెరువులో 11.50 లక్షల క్యూబిక్ మీటర్లకుగాను 3 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికను ఇప్పటి వరకు తీయగా, 'కుడా' 3 లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక తీసే పనులను చేపట్టింది. 'కుడా' ఇప్పటి వరకు 2 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించింది.



**35 శాతం పూడికతీత పూర్తి**

భద్రకాళి చెరువు పూడికతీత, వరద నివారణ పనులకు సంబంధించి ఇటీవల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రకాళి చెరువు పూడిక తీత 50 శాతం పూర్తయ్యిందని మంత్రి 'పొంగులేటి' ప్రకటించారు. వాస్తవానికి అధికార వర్గాల సమాచారం మేరకు ఇప్పటి వరకు కేవలం 35 శాతం పూడికతీత పనులు మాత్రమే పూర్తయ్యాయి. చెరువులో 14.50 లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక పేరుకుపోయింది. ఇందులో నీటిపారుదల శాఖ తీయాల్సిన 11.50 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీతలో కేవలం 3 లక్షల క్యూబిక్ మీటర్లను మాత్రమే తొలగించారు. 'కుడా' తీయాల్సిన 3 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీతలో 2 లక్షల క్యూబిక్ మీటర్లు తీసివేయగలిగింది. చెరువులో 1.2 మీటర్ల మేరకు తవ్వి పూడిక తీయడం ద్వారా మొత్తంగా 18 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించాలని నిర్ణయించారు. వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే మంత్రులు మాత్రం భద్రకాళి పూడికతీత 50 శాతం పూర్తయ్యిందని, మిగతా 50శాతాన్ని జూన్ 15వ తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశించడం గమనార్హం.

**70-100 ఎకరాల చెరువు భూములు కబ్జా**

భద్రకాళి చెరువు 400 ఎకరాలకు పైగా విస్తరించి ఉండగా, నేడు చెరువు 382 ఎకరాలకు కుదించబడింది. 70-100 ఎకరాల మేరకు చెరువు భూములు కబ్జాకు గురయ్యాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు, 'కుడా' అధికారులు కలిసి ఈ చెరువులోకి మురుగు చేరొద్దని నిర్మించిన కట్టతో కబ్జాలకు లైసెన్స్ ఇచ్చినట్టయ్యింది. దాంతో పెద్ద ఎత్తున కబ్జాదారులు చెరువు భూములను కబ్జా చేసి అక్రమంగా డాక్యుమెంట్లను సృష్టించి విచ్చలవిడిగా భవనాలను నిర్మించారు.

'భద్రి'లో ఆక్రమణలు వద్దు..

భద్రకాళి చెరువులో కబ్జాలు అధికమై వందల ఎకరాల చెరువు కుదించుకుపోయిన నేపథ్యంలో మళ్లీ అభివృద్ధి పేరిట చెరువు విస్తీర్ణాన్ని మరింత తగ్గించడం సరైన నిర్ణయం కాదు. చెరువు మధ్యలో ఎలాంటి నిర్మాణాలకూ అనుమతులు ఇవ్వకూడదు. ఉన్న చెరువుల విస్తీర్ణాన్ని కూడా కాపాడుకోలేకపోతే భవిష్యత్ తరాలు క్షమించవు.

పుల్లూరి సుధాకర్, ఫోరం ఫర్ బెటర్ వరంగల్

**పది రోజులుగా పూడికతీత పెండింగ్..**

భద్రకాళి చెరువులో పూడిక తీత పనులు పది రోజులుగా నిలిచిపోయాయి. మంత్రులు వచ్చిన సందర్భంలోనూ పూడికతీత పనులు నిలిచిపోయాయి. ఒకవైపు ఎండాకాలం ముగుస్తుండటంతో పూడికతీత పనులు పూర్తికాకపోతే వర్షాలు పడితే చెరువులోకి వాహనాలు పోవడం, పూడికతీయడం సాధ్యం కాని పని. పూడిక మట్టిని తీసుకుపోవడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో సోమవారం నీటిపారుదల శాఖ రూ.14.13 కోట్ల అంచనా వ్యయంతో ఆన్‌లైన్ టెండర్‌లకు ఆహ్వానం పలికింది. వచ్చే సోమవారం ఈ టెండర్‌కు తుది గడువు ముగియనుంది. అప్పటి వరకు చెరువులో పూడిక తీత పనులు నిలిచిపోయినట్టే.

**ఐల్యాండ్ నిర్మాణానికి అనుమతులేవీ..?**

భద్రకాళి చెరువులో 'కుడా' అధికారులు ఐల్యాండ్‌ను నిర్మిస్తున్నారు. ఈ ఐల్యాండ్ నిర్మాణానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి గాని, నీటిపారుదల శాఖ నుంచి గాని అనుమతులు తీసుకోలేదు. భద్రకాళి చెరువులో పూడిక తీయడానికి రూ.11.50 కోట్లను ఒకవైపు ఖర్చు పెడుతుండగా, మరోవైపు చెరువు మధ్యలో ఐల్యాండ్ నిర్మించడానికి మట్టిని గుట్టగా 'కుడా' పేర్చుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే చెరువు విస్తీర్ణం గణనీయంగా తగ్గిన నేపథ్యంలో 'కుడా' చేస్తున్న పనులపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భద్రకాళి చెరువు 2010-11 నుంచి పెద్ద ఎత్తున కబ్జాలకు గురైందన్న ఆరోపణలున్నాయి. 70-100 ఎకరాల చెరువు భూమి కబ్జాకు గురైన నేపథ్యంలో తాజాగా చేపడుతున్న పనులు సైతం చెరువు విస్తీర్ణాన్ని తగ్గించడం పట్ల నగరవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.






## హై కోర్టుల్లో 7లక్షల పెండింగ్ కేసులు

### జడ్జీల నియామకంపై సుప్రీం వ్యాఖ్యలు

**టిమీడియా, మే8,ఢిల్లీ:**

దేశంలో హైకోర్టు జడ్జీల నియామకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్?లోని హై కోర్టుల్లో 7 లక్షల క్రిమినల్ అప్పీళ్లు పెండింగ్?లో ఉన్నాయని వెల్లడించింది. ఈ క్రమంలో హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించిన పేర్లను త్వరగా సిఫారసు చేయాలని కేంద్రాన్ని కోరింది. ఈ క్రమంలో దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది.

**ఆ కోర్టులోనే ఎక్కువ**

అలహాబాద్ హై కోర్టులో గరిష్ఠంగా కేసులు పెండింగ్?లో ఉన్నాయని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్?లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అలహాబాద్ హై కోర్టులో 79 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 11 మందే పనిచేస్తున్నారని స్పష్టం చేసింది. అలాగే 94 మంది ఉండాల్సిన బాంబే హైకోర్టు 66 మంది న్యాయమూర్తులతో పనిచేస్తోందని వెల్లడించింది. 'కలకత్తా హై కోర్టులో మొత్తం 72 మంది న్యాయమూర్తులు ఉండాలి. అక్కడ 44 మంది న్యాయమూర్తులతో హై కోర్టు పనిచేస్తోంది. దిల్లీ హైకోర్టులో ప్రస్తుతం 41 మంది జడ్జీలు ఉన్నారు. అక్కడ సాధారణంగా 60 మంది న్యాయమూర్తులు ఉండాలి. హై కోర్టు న్యాయమూర్తుల కొరత వల్ల క్రిమినల్ అప్పీళ్లు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను అరికట్టాల్సి ఉంది' అని సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**'ఆ సిఫార్సులను త్వరగా క్లియర్ చేయాలి'**

కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొలీజియం సిఫార్సులను త్వరగా క్లియర్ చేయాలని సుప్రీం కోర్టు ధర్మాసనం కోరింది. హైకోర్టు జడ్జీల నియామకానికి సంబంధించిన పెండింగ్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం త్వరగా క్లియర్ చేస్తుందని ఆశిస్తున్నామని పేర్కొంది. కాగా, కేంద్ర ప్రభుత్వం వద్ద 2023 నాటి నాలుగు సిఫార్సులు, 2024లో చేసిన 13 సిఫార్సులు పెండింగ్?లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో హై కోర్టు న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి ఈ వ్యాఖ్యలు చేసింది.

**సుప్రీంకోర్టు జడ్జీల ఆస్తుల వెల్లడి**

న్యాయవ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే చర్యల్లో భాగంగా న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీంకోర్టు ఇటీవలే ప్రకటించింది. న్యాయమూర్తులు స్వయంగా అందజేసిన ఆస్తుల వివరాలను సర్వోన్నత న్యాయస్థానం తన వెబ్ సైట్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. వెబ్ సైట్?లో న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటనే కాకుండా హైకోర్టులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియ, హైకోర్టు కొలీజియానికి అప్పగించిన బాధ్యతల వివరాలు సహా ఇతర సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది.

# మోదీ చేస్తే గొప్ప - తెలంగాణ ప్రభుత్వం చేస్తే తప్పా




## హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



**టీ మీడియా, మే 8,హైదరాబాద్ బ్యూరో:**

బుద్ధభవన్‌లో హైడ్రా తొలి పోలీస్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. హైడ్రాకు సమకూర్చిన యంత్రాలు, వాహనాలను సైతం సీఎం ప్రారంభించారు.

**ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ**

మన పూర్వీకులు మనకు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మనకు మనుగడ ఉండదని, 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్? నగరాన్ని కాపాడుకునేందుకు హైడ్రా ఉపయోగపడుతోందని తెలిపారు. 76 ఏళ్లలో రాజ్యాంగాన్ని 100 సార్లకు పైగా సవరించుకున్నామని, మంచి పరిపాలన అందించేందుకే రాజ్యాంగాన్ని అన్నిసార్లు సవరించుకున్నామని, నగరాభివృద్ధి కోసం గత ముఖ్యమంత్రులు ఎన్నో చట్టాలు చేశారని అన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి అప్పటి నిజాం కన్నీరు పెట్టుకున్నారని, కన్నీరు పెట్టుకున్న నిజాం హైదరాబాద్‌కు మళ్లీ అలాంటి పరిస్థితి రావొద్దని భావించారని, గొప్ప ఇంజినీరు మోక్షగుండం విశ్వరయ్యను పిలిపించి హైదరాబాద్‌లో మూసీపై డ్రైనేజీ వ్యవస్థ నిర్మించారని గుర్తు చేశారు. పాతబస్తీ అంటే వెనుకబడిన ప్రాంతంగా పేరు స్థిరపడిపోయిందని, ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ అని భావించి అభివృద్ధి చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు.బెంగళూరులో గత ఏడాది వేసవిలో నీటికరువు వచ్చిందని, చెన్నై, ముంబయి వంటి నగరాల్లో వరదలు వస్తే2, 3 అంతస్థుల భవనాలు మునిగిపోతున్నాయని సీఎం గుర్తు చేశారు. దేశ రాజధాని దిల్లీలో కాలుష్యం పెరిగిపోయి జీవించలేని పరిస్థితి ఏర్పడిందని, మెట్రోపాలిటన్ నగరాల్లో జీవించలేని పరిస్థితులు ఉన్నాయని, హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రానీయొద్దని భావించామని అన్నారు.

**ఆక్రమించిన వారికే హైడ్రా అంటే భయం**

హైడ్రా అంటే ఇళ్లు కూల్చేది అన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేశారని, హైడ్రా అంటే ప్రభుత్వ, ప్రజల ఆస్తులు రక్షించేదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. చిన్న వర్షం వస్తే నగరంలో కాలనీలు మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కాలనీలకు వెళ్లే దారులను పెద్దలు ఆక్రమిస్తున్నారని, కబ్జాకు గురైన చెరువులు, నాలాలు, కాలనీల రోడ్లను హైడ్రా రక్షిస్తోందని తెలిపారు. వర్షం వస్తే రోడ్లపై కూలిన చెట్లను హైడ్రా నిమిషాల్లోనే తొలగిస్తోందని, నాలాల ఆక్రమణ వల్లే చెరువుల్లోకి వెళ్లాల్సిన నీరు రోడ్లపై నిలుస్తోందని, లేక్ వ్యూ మోహంతో చెరువుల పక్కన ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌లు నిర్మించుకున్నారని, ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌ల నుంచి వ్యర్థాలు, నీటిని చెరువుల్లోకి వదులుతున్నారని తెలిపారు. చెరువులు, నాలాలు ఆక్రమించిన వారికే హైడ్రా అంటే భయమని, మూసీని ప్రక్షాళన చేసి నగర వాసులకు మంచి జీవితం ఇవ్వాలని భావించామని అన్నారు.

**కొత్త ఉద్యోగాలు రాకుండా అడ్డుకున్నారు**

బీజేపీ ప్రభుత్వం గంగానది, యుమనా నదిని ప్రక్షాళన చేయటం లేదా? నదుల ప్రక్షాళనను బీజేపీ చేస్తే ఒప్పు మేం చేస్తే తప్పా? మోదీ, యోగి చేస్తే గొప్ప తెలంగాణ ప్రజలు చేసుకుంటే తప్పా? మోదీ చేస్తే గొప్ప తెలంగాణ ప్రభుత్వం చేస్తే తప్పా అని సీఎం ప్రశ్నించారు. మూసీలో ఆక్రమణలు తొలగిస్తే రియల్ ఎస్టేట్ పడిపోతుందని దుష్ప్రచారం చేశారని, కంచె గచ్చిబౌలి భూముల్లో అభివృద్ధి పనులు చేపడితే దాన్ని కూడా అడ్డుకున్నారని, ఐఎంజీ భారత్ అనే సంస్థ చేతిలో ఉన్న 400 ఎకరాల భూములను మేం కాపాడామని తెలిపారు. 400 ఎకరాలు ప్రైవేటు వ్యక్తి చేతిలో ఉంటే గత ప్రభుత్వం పదేళ్లపాటు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం కోర్టులో పోరాడి 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిందని, 400 ఎకరాల్లో కంపెనీలు నిర్మిస్తే లక్ష ఉద్యోగాలు వస్తాయని భావించామని, నగరం అభివృద్ధి కాకుండా, కొత్త ఉద్యోగాలు రాకుండా అడ్డుకున్నారని వివరించారు.హైడ్రాను మరింత బలోపేతం చేస్తుంది : హైడ్రా అనేది ప్రత్యేక వ్యవస్థగా అవతరించిందని, హైడ్రాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అధికారాలు ఇచ్చారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అనేక అధికారాలు ఒక దగ్గర కేంద్రీకరించడం వల్ల హైడ్రా పని సులభమవుతుందని , బుల్కాపూర్ నాలాకు సంబంధించిన సమస్యను ప్రత్యేక అధికారాలతో హైడ్రా ఒక రోజులోనే పరిష్కరించిందని గుర్తు చేశారు. దుండిగల్?లో రెండు చెరువుల మధ్య ఉన్న నాలా సమస్యను పరిష్కరించి అక్కడి ప్రజలకు ఊరట కల్పించామని సంతోషం వ్యక్తం చేశారు .సీఎం ఆశయాలకు అనుగుణంగా హైడ్రా శరవేగంగా పని చేస్తుందని వెల్లడించారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని హైడ్రా అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల రక్షణలోనే కాదు విపత్తుల నిర్వహణలోనూ హైడ్రా విశేషంగా కృషి చేస్తోందని స్పష్టం చేశారు. డీఆర్ఎఫ్?లోకి ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాలకు స్వల్ప మార్కులతో కోల్పోయిన వారిని తీసుకున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ రావడం హైడ్రాను మరింత బలోపేతం చేస్తుందని, ఆక్రమణ వెనుకున్న సుత్రధారుల పాత్ర కూడా బయటపడుతుందని తెలిపారు.